జగనన్న సురక్షతో సమస్యలకు పరిష్కారం

• ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి

నెల్లూరు రూరల్: జగనన్న సురక్ష కార్యక్రమంతో ప్రజా సమస్యలు పరిష్కారమవుతున్నాయని ఎంపీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆదాల ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. కొండ్లపూడి, పొట్టేపాళెంలోని సచివాలయాల వద్ద జగనన్న సురక్ష కార్యక్రమాన్ని జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మతో కలిసి శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడారు. వివిధ కారణాలతో సంక్షేమ పథకాల లబ్ధిని పొందలేకపోయిన వారికి సైతం ఈ కార్యక్రమం ద్వారా మేలు జరుగుతోందని తెలిపారు. ప్రజలకు అవసరమైన వివిధ ధ్రువీకరణ పత్రాలను వారి చెంతకే ఉచితంగా చేరుస్తున్నారని వివరించారు. వలంటీర్లు, సచివాలయ సిబ్బంది ఎంతో అంకితభావంతో పనిచేస్తున్నారని కొనియాడారు.

గ్రామాల అభివృద్ధికి తోడ్పాటు

జెడ్పీ నిధులతో జిల్లాలోని గ్రామాల అభివృద్ధికి తోడ్పాటునందిస్తామని జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ పేర్కొన్నారు. తాను జెడ్పీటీసీగా ప్రాతినిధ్యం వహిస్తున్న రూరల్ మండలంలోని గ్రామాలను మరింత అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. పొట్టేపాళెంలో రూ.45 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు, డ్రెయిన్లను ప్రారంభించడంతో పాటు రూ.20 లక్షలతో కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశామని పేర్కొన్నారు. డీసీసీబీ మాజీ చైర్మన్ ఆనం విజయకుమార్‌రెడ్డి, విజయ డెయిరీ చైర్మన్ రంగారెడ్డి, రూరల్ ఎంపీపీ విజయ్‌కుమార్, శ్రీకాంత్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, శేషురెడ్డి, వేదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన చైర్మన్ వేమిరెడ్డి సురేంద్రరెడ్డి, చెవిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రైల్వే బోర్డు మెంబర్ వెంకయ్య, మర్రిపాడు జెడ్పీటీసీ సుధాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ధ్రువీకరణ పత్రాలను అందజేస్తున్న ఆదాల ప్రభాకర్‌రెడ్డి, ఆనం అరుణమ్మ

అర్హులందరికీ ఇళ్ల స్థలాలివ్వాలి



మాట్లాడుతున్న కాకాణి గోవర్ధన్‌రెడ్డి

• మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

నెల్లూరు(పొగతోట): అర్హులందరికీ ఇళ్ల స్థలాలను మంజూరు చేయడంతో పాటు ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆదేశించారు. నగరంలోని జెడ్పీ కార్యాలయంలో కలెక్టర్ హరినారాయణన్, జేసీ కూర్మనాథ్, అధికారులతో శనివారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి మాట్లాడారు. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో మిగిలిన సమస్యలను జగనన్న సురక్షలో పరిష్కరించాలని సూచించారు. ఇంటి స్థలాలకు సంబంధించిన కోర్టు కేసులను త్వరగా పరిష్కరించేలా చూడాలన్నారు. ఇంటి స్థలాల సేకరణకు మంజూరైన నిధులు మిగిలుంటే వాటిని ఖర్చు చేయాలని చెప్పారు. శ్మశాన వాటికలకు అవసరమైన భూముల ప్రతిపాదనలను సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపాలని పేర్కొన్నారు. వెంకటాచలంలో ఫిష్ మార్కెట్, పొదలకూరులో మల్టీ పర్పస్ గోదాముల నిర్మాణాలకు భూములను కేటాయించాలని సూచించారు. ఆర్డీఓ మలోల, తదితరులు పాల్గొన్నారు.

ఆపద సమయంలోనూ భరోసా

నెల్లూరు రూరల్: ఆపద సమయంలోనూ ఆమంచర్ల సచివాలయ పరిధిలో వలంటీర్‌గా పనిచేస్తున్న ప్రవీణ్ విస్తృత సేవలను అందించారు. తనకు కేటాయించిన గృహాల వారికి పింఛన్‌ను సకాలంలో అందించారు. లాక్‌డౌన్ సమయంలో కోవిడ్ నిబంధనలను పాటిస్తూ లబ్ధిదారులకు సేవలను అందించారు. అప్పట్లో ప్రభుత్వం మంజూరు చేసిన రూ.వెయ్యిని పేదలకు అందజేశారు. పలువురి ఇళ్లకు వెళ్లి నిత్యావసర సరుకులు, కూరగాయలనూ ఇచ్చారు. ఈయన సేవలను పలువురు అభినందిస్తున్నారు.



పింఛన్‌ను అందజేస్తున్న ప్రవీణ్

సేవలు మరువలేనివి

కరోనా సమయంలో ఉన్నట్లుండి లాక్‌డౌన్‌ను ప్రకటించడంతో ఆర్థికంగా ఇబ్బంది పడ్డాం. ఓ రోజు ఉదయం వలంటీర్ ప్రవీణ్ మా ఇంటికొచ్చి రూ.వెయ్యిని అందజేశారు. ఎందుకొస్తున్నావయ్యానని ప్రశ్నిస్తే, పేదల కోసం ఈ మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందజేసిందని చెప్పారు. ఈ నగదు మా అవసరాలకు పనికొచ్చింది. మా వలంటీర్ సేవలు మరువలేం.



– సరోజనమ్మ, సిద్ధవరప్పాడు

కాపు భవన ప్రారంభం నేడు

నెల్లూరు(మినీబైపాస్): నగరంలోని ఇరుకళల పరమేశ్వరి దేవస్థాన సమీపంలో నిర్మించిన కాపు భవన్‌ను ఆదివారం ప్రారంభించనున్నారని బలిజ కులాల ఐక్య వేదిక కన్వీనర్ అరిగెల సాయిరామ్ పేర్కొన్నారు. ఈ మేరకు ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశాన్ని శనివారం నిర్వహించారు. కార్యక్రమానికి తరలిరావాలని కోరారు.

గురుకుల పాఠశాలలో న్యాయవిజ్ఞాన సదస్సు

నెల్లూరు(వీఆర్సీసెంటర్): పొదలకూరు రోడ్డులోని బాలికల గురుకుల పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సును శనివారం నిర్వహించారు. న్యాయసేవాధికార సంస్థ జిల్లా చైర్‌పర్సన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి యామిని ఆదేశాల మేరకు నిర్వహించిన కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి వాణి మాట్లాడారు.

బాలల హక్కుల చట్టం 2005లో అమల్లోకి వచ్చిందని చెప్పారు. అనంతరం గురుకుల పాఠశాలలో వసతులపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి వాణి

యాదవ భవన్ నిర్మాణానికి విరాళం

నెల్లూరు(వీఆర్సీసెంటర్): నగరంలోని జిల్లా యాదవ భవన్ నిర్మాణానికి రూ.రెండు లక్షల విరాళాన్ని సమతా నర్సింగ్ హోమ్ అధినేత డాక్టర్ మాదాల వెంకటేశ్వరరావు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా నాగకిషోర్‌యాదవ్ మాట్లాడారు. యాదవ్ భవన్‌లో ఒక గది నిర్మాణానికి గానూ విరాళాన్ని ఆయన అందజేశారని తెలిపారు. భవన నిర్మాణానికి దాతలు సహాయ, సహకారాలను అందించాలని కోరారు. సభ్యులు వెంకటసుబ్బయ్య, మధుసూదన్‌రావు, నాగేంద్ర, రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.



ప్రజల చెంతకే సేవలు



ధ్రువీకరణ పత్రాన్ని అందజేస్తున్న వికాస్ మర్మత్

నెల్లూరు(బారకాసు): ప్రజల చెంతకే సేవలను అందించాలనే ఉద్దేశంతో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని కమిషనర్ వికాస్ మర్మత్ పేర్కొన్నారు. 19, 30వ డివిజన్లకు సంబంధించి హరనాథపురంలో, 7, 48, 49వ డివిజన్లకు సంబంధించి స్టోన్‌హౌస్‌పేట, మూలాపేట, కోటమిట్ట, చిన్నబజార్ ప్రాంతాల్లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. కార్యక్రమం ద్వారా అవసరమైన ధ్రువీకరణ పత్రాలను ఉచితంగా పొందాలని కోరారు. అధార్ అప్‌డేట్, వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి ప్రజలకు అవసరమైన సేవలను అందిస్తున్నామని పేర్కొన్నారు.

సమస్యలకు త్వరితగతిన పరిష్కారం

నెల్లూరు(బారకాసు): జిల్లాలో జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతంగా సాగుతోందని, ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కారమవుతున్నాయని 21వ డివిజన్ కార్పొరేటర్ మొయిళ్ల గౌరి పేర్కొన్నారు. జగనన్న ప్రభుత్వంలో చేసిన మేలు, చేయాల్సిన పనులను తెలుసుకునేందుకు గానూ డివిజన్లో శనివారం ఆమె పర్యటించారు. జేసీఎస్ మండల ఇన్‌చార్జి మొయిళ్ల సురేష్‌రెడ్డి, నేతలు రాజారెడ్డి, సుబ్బారావు, వెంకటరత్నం, సుబ్బారెడ్డి, మాల్యాద్రి, మునీర్, తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

నెల్లూరు(బృందావనం): సేవా భావాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని 25 కళాసంఘాల అధ్యక్షుడు అమరావతి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఇస్కాన్ సిటీలోని ద్వారకామాయి వృద్ధాశ్రమంలో కళాసంఘాల కన్వీనర్, గాయకుడు భాస్కర్ జన్మదినాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులకు దుప్పట్లు, మిఠాయిలను పంపిణీ చేశారు. హాస్య నటుడు దోర్నాల హరిబాబు, చిత్రకారుడు అమీర్‌జాన్, సింహపురి మూవీ అసోసియేషన్ అధ్యక్షుడు సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



తడి, పొడి చెత్తను వేర్వేరుగా అందజేయండి

నెల్లూరు(బారకాసు): ఇంటింటి చెత్త సేకరణలో భాగంగా తడి, పొడి చెత్తను వేర్వేరుగా అందించి మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణకు సహకరించాలని కమిషనర్ వికాస్ మర్మత్ కోరారు. ఐదో డివిజన్ పరిధిలోని జాకీర్‌హుస్సేన్‌నగర్, సత్యనారాయణపురం, తదితర ప్రాంతాల్లో చెత్త సేకరణ పనులను శనివారం పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. డివిజన్లో వీధికుక్కలు అధికంగా ఉన్నాయని ఫిర్యాదులొచ్చాయని, వీటి నియంత్రణకు చర్యలు చేపట్టాలని సూచించారు. కొన్ని వీధుల్లో చెత్తను రోడ్లపై వేయడాన్ని గమనించి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంహెచ్‌ఓ వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

సచివాలయంలో తనిఖీ

నగరపాలక సంస్థ పరిధిలోని 8 / 1, 2 ముకుందాపురం, సీఆర్పీ డొంక వార్డు సచివాలయాలను కమిషనర్ తనిఖీ చేశారు. సచివాలయంలో పెండింగ్‌లో ఉన్న సేవలను నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని ఆదేశించారు. కార్పొరేటర్ మొగళ్లపల్లి కామాక్షిదేవి, తదితరులు పాల్గొన్నారు.



బైక్ దొంగల అరెస్ట్

నెల్లూరు(క్రైమ్): బైక్ చోరీలకు పాల్పడుతూ పోలీసుల కళ్లుగప్పి తిరుగుతున్న ఇద్దరు దొంగలను చిన్నబజార్ పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. పోలీసుల సమాచారం మేరకు.. ఆత్మకూరు మండలంలోని వాశిలికి చెందిన ప్రసాద్, విడవలూరు మండలం ముదివర్తికి చెందిన శివకుమార్ స్నేహితులు. ఇద్దరూ కలిసి బైక్ చోరీలకు పాల్పడసాగారు. మద్రాస్ బస్టాండ్ సమీపంలో షణ్ముగం ముత్తుమారన్‌ను ఈ నెల 13న కత్తితో బెదిరించి బైక్‌ను అపహరించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించారు. సాంకేతికత ఆధారంగా నిందితులను గుర్తించి అరెస్ట్ చేశారు. వీరి నుంచి ఏడు బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు.

క్రీడాకారుల ఉన్నతికి కృషి

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): క్రీడాకారుల ఉన్నతికి ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఎంతో కృషి చేస్తోందని జిల్లా అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి మునిగిరీష్ పేర్కొన్నారు. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ సిల్వర్ జూబ్లీ వేడుకల్లో భాగంగా ఏసీ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో గల క్రికెట్ క్రీడా ప్రాంగణంలో మొక్కలను శనివారం నాటారు. జిల్లా క్రీడాప్రాధికార సంస్థ చీఫ్ కోచ్ యతిరాజ్, జిల్లా అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గౌరీశంకర్, కోశాధికారి అబూబకర్, మాజీ కార్యదర్శి శ్రీనివాసులురెడ్డి, సీనియర్ క్రీడాకారులు గుప్తా, రాజశేఖర్, శ్రీనివాసులు, బాలసుబ్రహ్మణ్యం, శ్రీధర్, రవి, తదితరులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న మునిగిరీష్, తదితరులు

ఉత్సాహంగా 'యువ ఉత్సవ్'

నెల్లూరు(బృందావనం): దేశ ప్రగతిలో యువత ప్రధాన భూమిక పోషించాలని, దీనికి తగిన కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ నాగసాయి సూరి పేర్కొన్నారు. పురమందిరంలో జిల్లా స్థాయి యువ ఉత్సవ్‌ను జిల్లా నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. అనంతరం వక్తృత్వ, గేయరచన, మొబైల్ ఫొటోగ్రఫీ, పెయింటింగ్, సాంస్కృతిక పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. ఎన్ఐసీ జిల్లా అధికారి సురేష్‌బాబు, బీసీ వెల్ఫేర్ అధికారి వెంకటయ్య, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఉదయశంకర్,, నాబార్డు డీడీఎం రవిసింగ్, నెహ్రూ యువ కేంద్ర జిల్లా అధికారి మహేంద్రరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



రౌడీషీటర్లపై కఠిన చర్యలు చేపట్టాలి

నెల్లూరు(క్రైమ్): జిల్లాలోని అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో రౌడీషీటర్ల జాబితాలను రూపొందించి.. సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు చేపట్టాలని గుంటూరు రేంజ్ ఐజీ పాలరాజు ఆదేశించారు. రేంజ్ పరిధిలోని ఎస్పీలు, డీఎస్పీలు, ఇన్‌స్పెక్టర్లతో జూమ్ వీడియో కాన్ఫరెన్స్‌ను శనివారం నిర్వహించారు. రౌడీషీటర్లు, గంజాయి.. పెండింగ్ కేసులు, రోడ్డు ప్రమాదాలు, తదితర అంశాలపై సమీక్షించిన అనంతరం ఆయన మాట్లాడారు. హత్య, లైంగిక దాడి, గంజాయి, పోక్సో కేసుల్లో నిందితులపై రౌడీషీట్లను తెరవాలని సూచించారు. రౌడీషీటర్లకు క్రమం తప్పకుండా తమదైన శైలిలో కౌన్సెలింగ్ ఇవ్వడంతో పాటు నిఘాను ఉంచాలన్నారు. గంజాయి రవాణా, విక్రయాలతో పాటు సేవనంపై ఉక్కుపాదం మోపాలని ఆదేశించారు. కేసుల పెండెన్సీ అధికంగా ఉన్న ఐదు స్టేషన్ల వివరాలను తెలుసుకొని.. వీటిని తగ్గించే అంశమై దిశానిర్దేశం చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. బ్లాక్ స్పాట్లను గుర్తించి సైన్ బోర్డులు, ఇసుక డ్రమ్‌లు, లైటింగ్, తదితరాలను ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లాలో నమోదైన కేసులు, రౌడీషీటర్లు, అసాంఘిక శక్తులు, పెండింగ్ కేసులు, గంజాయి అక్రమ రవాణా కట్టడికి చేపడుతున్న చర్యలను ఎస్పీ వివరించారు. ఏఎస్పీ హిమవతి, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన శిక్షణ తరగతులు

నెల్లూరు (టౌన్): ఐఎఫ్‌పీఎస్, స్మార్ట్ టీవీ కంటెంట్‌పై జిల్లాలోని ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న శిక్షణ తరగతులు శనివారంతో ముగిశాయి. జిల్లాలోని 6500 మంది ఉపాధ్యాయులు శిక్షణ తరగతులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఈఓ గంగాభవానీ మాట్లాడారు. నాడు – నేడు ద్వారా రెండు విడతల్లో ఎంపికైన పాఠశాలల్లో ఐఎఫ్‌పీఎస్, స్మార్ట్ టీవీలను మరో రెండు రోజుల్లో ఏర్పాటు చేయనున్నారని వెల్లడించారు. వీటిని ఉపయోగించి మెరుగైన ఫలితాలను సాధించాలని సూచించారు. విద్యా రంగాన్ని డిజిటల్ విద్య బలోపేతం చేస్తుందని తెలిపారు. సమగ్రశిక్ష ఏపీసీ ఉషారాణి, ఏఎంఓ సుధీర్‌బాబు, ఏపీఓ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గంగాభవానీ

క్లుప్తంగా

వైద్య ఖర్చులకు రూ.20 వేల అందజేత



నెల్లూరు(బృందావనం): ఆత్మకూరు బస్టాండ్ సమీపంలోని పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద 200 మంది పేదలకు అన్నదానాన్ని శనివారం నిర్వహించారు. పొగతోటలోని చక్రాల వారి ట్రస్ట్ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం వైద్య ఖర్చుల నిమిత్తం రఘురామశర్మ, సురేంద్రకు రూ.10 వేల చొప్పున అందజేశారు. ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ చక్రాల ఆనందకుమార్, ఆదిశంకర ధ్యాన మందిర కమిటీ అధ్యక్షుడు పారా శ్రీధర్‌శర్మ, బ్రాహ్మణ నేతలు ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్, శ్రీనివాసరావు, లీలామోహన్, శ్వేత, ప్రభాకర్‌రావు, ప్రభాకర్, శ్రీహరిప్రసాద్, మైపాడు రాజా, తదితరులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 20 నుంచి అక్కినేని జయంత్యుత్సవాలు



ఆహ్వాన పత్రికలను ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

నెల్లూరు(బృందావనం): నటసామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు శతజయంతి ఉత్సవాలను నగరంలో సెప్టెంబర్ 20 నుంచి నిర్వహించనున్నామని ఆయన అభిమాని బొగ్గవరపు శ్రీమన్నారాయణ పేర్కొన్నారు. కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రికలను పురమందిరంలోని వర్ధమాన సమాజ మందిరంలో శనివారం ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. 82064 35854 నంబర్‌ను సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. సూర్యప్రకాశం, మురళీమోహన్‌రావు, రామచంద్రరావు, రాయప్ప, రామ్మోహన్‌రావు, రమేష్, కళాకారులు రాధాకృష్ణ, కృష్ణ, సత్యం, తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

కొడవలూరు: మండలంలోని నార్తురాజుపాళెం, యల్లాయపాళెం, పద్మనాభసత్రంలోని ఎరువుల దుకాణాలను కందుకూరు ఏడీఏ పి.అనసూయ, మనుబోలు ఏఓ జహీర్‌ల బృందం శనివారం తనిఖీలు చేపట్టింది. ఈ సందర్భంగా వారు ఎరువులు, పురుగు మందులను ఎమ్మార్పీకి విక్రయిస్తున్నారా?, ఫారం 'ఓ' కలిగి ఉన్నారా?, స్టాక్ రిజిస్టరులోని నిల్వలకు, వాస్తవ నిల్వలకు వ్యత్యాసాలున్నాయా? అని పరిశీలించారు. పలు దుకాణాల్లో వాస్తవ నిల్వలకు, రిజిస్టరులోని నిల్వలకు వ్యత్యాసాలుండడంతో అమ్మకాలను నిలిపివేస్తూ ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఏడీఏ అనసూయ మాట్లాడుతూ ప్రతి దుకాణదారు విధిగా ఎమ్మార్పీకి విక్రయించడంతో పాటు ఫారం ఓను కలిగి ఉండాలన్నారు. ఎక్కడైనా అవకతవకలు జరిగితే అమ్మకాలను నిలిపివేస్తామని హెచ్చరించారు. వారి వెంట కొడవలూరు ఏఓ లక్ష్మి ఉన్నారు.

డిగ్రీ పరీక్షలకు 655 మంది గైర్హాజరు

వెంకటాచలం: విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాలల్లో శనివారం నిర్వహించిన డిగ్రీ పరీక్షలకు 655 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని ఆ విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ ఆర్.ప్రభాకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం నిర్వహించిన రెండో సెమిస్టర్ పరీక్షలకు 5,927 మంది విద్యార్థులు హాజరు కావాల్సిఉండగా 5,294 మంది హాజరై 633 మంది గైర్హాజరయ్యారు. కావలిలోని జవహర్ భారతి డిగ్రీ కళాశాల పరీక్ష కేంద్రంలో ఒక విద్యార్థి డిబార్ అయ్యారు. అలాగే మధ్యాహ్నం నిర్వహించిన రెండో సెమిస్టర్ పరీక్షలకు 327 మంది విద్యార్థులు హాజరు కావాల్సిఉండగా 305 మంది హాజరై, 22 మంది గైర్హాజరయ్యారు. మొత్తమ్మీద శనివారం జరిగిన పరీక్షలకు 655 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు.

ఆలయానికి మైక్‌సెట్ వితరణ



మనుబోలు : మనుబోలు పంచాయతీ పరిధిలోని యాచవరం గ్రామంలో అభయాంజనేయస్వామి దేవాలయానికి దాతలు శనివారం రూ.30 వేల విలువైన మైక్‌సెట్, యాంప్లిఫయర్‌ను వితరణ చేశారు. హైదరాబాద్‌కు చెందిన సన్నపురెడ్డి వెంకటరమణారెడ్డి ఆలయ అర్చకుడు సుబ్రహ్మణ్యంశర్మ కోరిక మేరకు ఆలయానికి మైక్‌సెట్‌ను విరాళంగా ఇచ్చారు. దీనిని ఆలయ ధర్మకర్తలు చల్లా చిన్నరమణయ్య, వై.అంకయ్య కలిసి అర్చకుడికి అందజేశారు.